మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

పగిలిన పైప్‌లైన్-వృధాగా తాగునీరు

వృధాగా పారుతున్న తాగు నీరు

పుల్కల్, నవంబరు 14, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జెసిబితో మట్టి కాలువలు తవ్వుతుండగా మంజీరా వాటర్ పైప్‌లైన్ పగిలి పోయింది. పగిలిని పైప్‌లైన్‌కు వెంటనే మరమ్మత్తుల చేయకుండా బాధ్యులు అట్లే వదిలేయడంతోనీరు వృధాగా పారుతోంది. గ్రామంలో తాగునీటి కొరకు అల్లాడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేసి తాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు వినతి చేస్తున్నారు.

మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

-సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షుడు కంచరి బ్రహ్మం

అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త: మెదక్ జిల్లాలను రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలపాలని సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షులు కంచరి బ్రహ్మం డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్‌లోని కలెక్టర్ కార్యాలయంలో ఈమేరకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా సిరిసిల్ల జోన్‌లో ఉండటంతో నిరుద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం, నష్టం వాటిల్లుతోందన్నారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు సరిహద్దుల్లో ఉన్నందున జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపితే అందరికి ప్రయోజనం చేరుకూరుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ప్రస్తుత సిరిసిల్ల జోన్‌లో కాంపిటీషన్ అధికంగా ఉందని, ఫలితంగా విద్యార్థులు కష్టనష్టాలకు లోనవుతున్నారన్నారు. జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. మెదక్‌లో నిర్వహించ బోయే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపే విధంగా ఆపధర్మ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌ఆవు ప్రకటన చేయాలన్నారు.

ఎంసిఎంసిసెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా సాధారణ, వ్యయపరిశీలకులు

ఎంసిఎంసి మీడియా సెంటర్‌ను పరిశీలించిన

జిల్లా సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు

మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త: సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) మీడియా సెంటర్‌ను జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ, వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్, పోలీసు పరిశీలకుడు సంతోష్‌కుమార్ తుకారాంలు పరిశీలించారు. వారి వెంట జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్‌లు ఉన్నారు. జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. సీవిజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ టీమ్ పనితీరు, మీడియాలలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అనంతరం కలెక్టర్ నియోజకవర్గంలో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం, ఒకేసారి పెద్దమొత్తంలో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు, జీఎస్టీ అకౌంట్‌ల వివరాలు, ఇప్పటి వరకు సీజ్ అయిన డబ్బు, మద్యం, నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెదక్‌లో సిఎం ప్రజా ఆశీర్వాద సభ

సభ ఏర్పాట్ల దృశ్యం

మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని సీఎస్ఐ మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు సిఎం కేసీఆర్ హాజరైప్రసంగించనున్నట్లు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు.

కలెక్టరేట్‌లో మెటీరియల్ రూంల పరిశీలన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

కలెక్టరేట్‌లో మెటీరియల్ రూంలను పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్

శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ కలెక్టరేట్‌లో మెటీరియల్ రూంలను పరిశీలించారు. ఈవీఎం మిషన్లలో వాడే బ్యాటరీలు, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినయోదారుల సంబంధించి పలు పరికరాలు, అలాగే జిల్లాలో కొత్తగా దాదాపు 28 వేల ఓటరు కార్డులు ప్యాకింగ్ ప్రక్రియ వేగవంతం చేసి అయా అభ్యర్థికి ఓటరు కార్డు పోస్టు ద్వారా అందివ్వాలని ఆదేశించారు. అధికారులు ఈ ప్రక్రియలో అలసత్వం ప్రదర్శించకుండా అయా శాఖల సిబ్బందితో ప్యాకింగ్ ప్ర క్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్,కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పౌర సరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని రంగాధంపల్లిలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్ పరిశీలించారు. రైతులతో కొనుగోళ్లు, వసతులపై ఆరా తీశారు. కేంద్రంలో గల వేయింగ్ స్కేల్ పనితీరును పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఎప్పటికప్పుడు లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

జిల్లాలో విస్తృత వాహనాల తనిఖీలు

మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం హవేళిఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పోచమ్మరాల్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఆధారాలు లేని డబ్బు 51,500 సీజ్ చేయడం జరిగింది.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త:
జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు.సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట కాంట్రాక్టర్‌లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెవివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ఏ రోజుకు ఆ రోజే ట్యాబ్ ఎంట్రీ చేయాలని డిసిఓ, డిఆర్‌డిఓలకు సూచించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ పాటికే కొనుగోలు చేయడం పూర్తయిందని గుర్తు చేశారు. ట్రాన్స్‌

అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

పోర్టు కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు అడిగిన వెంటనే వాహనాలను తరలించాలి సూచించారు. మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యంను వెంట వెంటనే దించుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధవి, డిసిఓ ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, డిఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, ఏఈడి సూర్యారావు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ గాయత్రీదేవి

పిహెచ్‌సిలను సందర్శించిన డిఎంహెచ్ఓ

న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రిదేవి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను గాయత్రీ దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ ఆసుపత్రి డాక్టర్ గణపతి, సూపర్‌వైజర్ మార్త, సిహెచ్ఓ మొగులయ్య, మిర్జాపూర్(బి) ఆసుపత్రి డాక్టర్ నృపెన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-రైతులకు ఎంపిడిఓ శంకర్ సూచన

గడి పెద్దాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎంపిడిఓ శంకర్

అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త: ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకుని ఆర్థికంగా నష్టాలకు గురికావద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని లబ్దిపొందాలని ఎంపిడిఓ శంకర్ సూచించారు. మంగళవారం మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపిడిఓ ప్రారంభించారు. కొనుగోల కేంద్రాలకు వచ్చే రైతులకు బాధ్యులు ఇబ్బందులు కల్గకుంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి ఏబీఎన్ నాగరాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొడపాక నాయకుల బైండోవర్

పాపాన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త: ఎన్నికలను పురష్కరించుకుని ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రధాన పార్టీలకు చెందిన నాయకులను అధికారులు బైండోవర్ చేస్తున్నారు. మండల పరిధిలోని కొడుపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పంతుల భూమన్న, నాయకులు అప్పర్, నర్సింలు, మల్లపేంట సర్పంచ్ బాపురెడ్డిలను పోలీసులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. మండలంలో 14మంది నాయకులను పోలీసులు బైండోవర్ చేసినట్లు తెలుస్తోంది. బైండోవర్ అయిన వారిలో పోలీసు కేసులు లేని వారు సైతం ఉండటంతో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొడుపాక నాయకులను బైండోవర్ చేస్తున్న దృశ్యం

గజ్వేల్‌లో 28, హుస్నాబాద్‌లో ఒకరు నామినేషన్లు ఉపసంహరించుకున్న స్వతంత్ర అభ్యర్థులు

నేటితో ముగియనున్న ఉపసంహరణ గడువు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా మంగళవారం జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన కొందరూ తమ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో కలిసి 127 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో 13 మంది నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 114 మంది మిగిలారు. దీంతో ఉపసంహరణలో భాగంగా మొదటి రోజు 28 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా 86 మంది మిగిలారు. కాగా హుస్నాబాద్‌లో 36 మందికిగానూ స్వతంత్రఅభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఒకరు తమ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో హుస్నాబాద్‌లో 35 మంది ఉన్నారు. సిద్దిపేటలో 37, దుబ్బాకలో 22 మంది ఉండగా ఒక్కరూ నామినేషన్ ఉపసంహరించుకోలేదు. నేడు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉండడంతో ఎంత మంది తప్పుకుంటారో వేచి చూద్దాం మరి.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

పోలీస్ బలగాల ఫ్లాగ్‌మార్చ్ దృశ్యం

హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త : ఓటు హక్కును నిర్భయంగా వేసేందుకు ఉపకరించేలా మంగళవారం హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండలంలోని మడథ, రాములపల్లి, ఉమ్మాపూర్ గ్రామాలలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, పోలీస్ స్పెషల్ బెటాలియన్‌తో కలసి ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించాయి. ఈ సందర్భంగా గ్రామాలలోని వీధుల్లో పోలీస్‌బలగాలు సంచరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఓటు విషయంలో ప్రజలను ఎవరైనా వేదింపులకు గురిచేస్తే వెంటనే 100,8712667100కు లేదా భారత ఎన్నికలసంఘం ప్రవేశపెట్టిన సివిజిల్‌యాప్‌తోపాటు టోల్‌ఫ్రీనంబర్ 1950 నంబర్ల ద్వార సమాచారం అందించాలన్నారు. మార్చ్‌లో పోలీస్ బలగాలు పాల్గొన్నాయి.

పాడిచన్‌పల్లి పాఠశాలలో మాక్ పోలింగ్

పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త: పొడిచన్‌పల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు ఆవశ్యకత, ఎన్నికల విధానంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఎన్నికల నామినేషన్, పోలింగ్ విషయమై ఈవీఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రయోగాత్మకంగా ఓటింటి నిర్వహించారు. ఓటింగ్ కార్యక్రమంలో 145మంది విద్యార్థులు పాల్గొన్నారు. 5గురు విద్యార్థులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేయగా ఎన్నికల గుర్తును కేటాయించారు. పోలింగ్ నిర్వహించి కౌంటింగ్ నిర్వహించి గెలుపొందిన అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు. మాక్‌పోలింగ్ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ బి దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు కే కిషన్, జి భవాని, నరపసాద్, ఎ వెంకటేశం, డి గన్ను, కె శ్రీలక్ష్మి, డి వరి, జి శ్రీనివాస్, అమీనా బేగం, పాషా తదితరులు పాల్గొన్నారు.

పొడిచన్‌పల్లిలో మాక్‌పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

చెక్‌పోస్టు సిబ్బందితో మాట్లాడుతున్న అడిషనల్ డిసిపి మల్లారెడ్డి

ప్రశాంత వాతావరణంలో

ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి

అడిషనల్ డిసిపి, ఎల్‌వో మల్లారెడ్డి

అక్కన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త : జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తిచేశామని అడిషనల్ డిసిపి, ఎల్‌వో మల్లారెడ్డి అన్నారు. మంగళవారం అక్కన్నపేట శివారులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును ఆయన సందర్శించి పరిశీలించారు. పోలీస్ కమిషనర్ శ్వేతరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల నియమావళి ప్రకారం ఎవరైనా అక్రమంగా నగదు, మద్యంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేవాటిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.చెక్‌పోస్టులో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ 24 గంటలు విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియో జకవర్గాల లో ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే 8712667309 నంబర్‌కు సమాచారం అందించవచ్చన్నారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

-అధికారులతో జిల్లా జనరల్ అబ్జర్వర్ పవన్‌కుమార్

ఎన్నికల అధికారులకు సూచనలు చేస్తున్న పవన్‌కుమార్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త: ఈ నెల 30వ తేదీన కొనసాగే శాసన సభ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ఓటర్లు స్వేచ్ఛాయుతంగా ఓటును సద్వినియోగం చేసుకునేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా జనరల్ అబ్జార్వర్ పవన్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లాకు కేటాయించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్, ఖర్యుల అబ్జర్వర్, పోలీసు అబ్జర్వర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ నాయకులకు, అధికారులకు ఎలాంటి సందేమాలు ఉన్నా నివృతి చేసుకోవాలన్నారు. పలువురు నాయకులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్‌కుమర్, వ్యయ పరిశీలకులు నాజీం జైఖాన్, కేపి జయకర్, కే విజయ్ కృష్ణ వెలాన్, పోలీస్ అబ్జర్వర్ దయాల్ గంగ్వార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలియజేయండి

ఎన్నికల అబ్జర్వర్ సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నజీమ్ జై ఖాన్

పటాన్‌చెరు, నవంబర్ 14, ప్రభాతవార్త: అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఎవైన ఉన్నట్లైతే తన దృష్టికి తిసుకురావాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నజీమ్ జై ఖాన్, ఐఏఎస్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏవైనా ఉన్నట్లైతే ప్రజలు, ప్రజాప్రతినిధుల ఫోన్ నెంబర్ 8143658070లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల మధ్య భానూర్, బీడిఎల్ మంజీరా గెస్ట్ హౌజ్‌లో తనను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన ఎన్నికల అధికారి శరత్

పటాన్‌చెరు, నవంబర్ 14,ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గం రుద్రారంలోని గీతం యూనివర్సిటీ స్ట్రాంగ్ రుమ్‌లను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్. జిల్లా ఎస్పీ రూపేష్ ఐదు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లను కౌంటింగ్ హాల్‌లను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సంగ్లా, పవన్ కుమార్, వ్యయ పరిశీలకులు నాజీమ్, జైఖాన్, పోలీస్ అబ్జర్వర్ దయాల్ గంగ్వార్, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గీతం యునివర్సిటీ స్ట్రాంగ్ రుమ్‌లను పరిశీలిస్తున్న శరత్

బుజ్జగింపులకు తెర లేపిన నాయకులు

◆ ముగిసిన నామినేషన్ల పరిశీలన ◆ నేడు ఉపసంహరణకు తుది గడువు ◆ బరిలో ఉండేదెవరో పోయేది ఎవరో

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఘట్టంతో పాటు పరిశీలన కార్యక్రమం పూర్తి కావడంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు బుజ్జగింపులకు తెర లేపారు. జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు వివిధ గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల నుంచి పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖాలు చేశారు. ఈనెల 15న నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ఉండడంతో స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేసిన వారిని ఉపసంహరించుకునేలా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు తంటాలు పడుతున్నట్లు తెలుస్తుంది. సిద్దిపేటలో 39 మంది నామినేషన్లు దాఖాలు చేయగా 2 నామినేషన్లు తిరస్కరణకుగురికాగా 37 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు గుర్తించారు. దుబ్బాకలో 22 నామినేషన్లు దాఖలు కాగా 7 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 15 మంది నామినేషన్లకు అధికారులు ఒకే చెప్పారు. హుస్నాబాద్‌లో 36 నామినేషన్లు దాఖలు కాగా 2 నామినేషన్లు తిరస్కరించారు. దీంతో 34 మంది నామినేషన్లకు ఒకే చెప్పారు. గజ్వేల్ 127 మందికి పైగా నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలన 13 మంది నామినేషన్ల తిర స్కరించారు. దీంతో 114 మంది నామినేషన్లను అధికారులు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. నామినేషన్ల పరిశీలన పూర్తి కావడంతో ఇక ఉపసంహరణ గడువు నాటితో ముగిస్తుండడంతో స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేసిన వారిని పోటీ నుంచి తప్పించి తమవైపు మలుపుకోవడానికి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు నాయకులు బుజ్జగింపులు చేస్తు న్నట్లు తెలుస్తుంది. నయానో బయానో ఇచ్చి ఎలాగైన పోటీ నుంచి తప్పించడానికి నాయకులు నానా పాట్లు పడుతున్నట్లు సమాచారం. జిల్లాలో సిఎం కెసిఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గం నుంచి 127 మంది నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలనలో 13 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 114 నామినేషన్లు గుర్తించారు.

జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సిఎం పోటీచేస్తున్న గజ్వేల్‌నుంచి పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు కావడం చర్చనీయంశంగా మారింది. గజ్వేల్‌లో భూ, ధరణి బాధితులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, నిరుద్యోగులు స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఎలాగైనా భూ,ధరణి, అమరవీరుల కుటుంబ సభ్యులను నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి బుజ్జగింపులు చేస్తున్నట్లు సమాచారం.

అలాగే హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాకలో సైతం స్వతంత్రులను ఉపసంహరించుకునేలా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు బుజ్జగింపులు చేస్తున్నట్లు తెలుస్తుంది. మరి ఎవరూ ఉపసంహరించుకుంటారో ఎవరూ బరిలో ఉంటారో వేచి చూద్దాం మరి.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఇద్దరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త:
ఆర్టీసి బస్సు డ్రైవర్ నిర్లక్షానికి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు సంబంధించి పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామం వద్ద మండల పరిధిలోని సీతానగర్ గ్రామానికి చెందిన విజయ్‌కుమార్(14), సాయి కుమార్(13), అజయ్ కలిసి ద్విక్ర వాహనంపై వెళుతుండగా అల్లాదుర్గం నుంచి పిట్లంకు వెళుతున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. పంతెనల వద్ద వేగ నియంత్రణకు కట్టలు పెద్దగా లేకపోవడంతో బస్సు వేగంగా వచ్చినట్లు పేర్కొంటున్నారు. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మండలంలోని ప్రధాన గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు : ఎస్ఐ శంకర్

బొంరాస్‌పేట్,నవంబర్ 14ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు ప్రధాన గ్రామాల్లో సీసీ కెమోరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై శంకర్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఒక్క సీసీ కెమోరా వంద మంది పోలీసులతో సమానమన్నారు.నేరాల నియంత్రణతో పాటు చోరీల సంఘటన తదితర అంశాలపై సీసీ కెమోరాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు.అందులో భాగంగా మండల కేంద్రంలోని బొంరాస్ పేట్‌తో పాటు మండల పరిధిలోని తుంకిమెట్ల,రేగడిమైలారం,ఎకె ్కపల్లి,వడిచర్ల,మహంతిపూర్ తదితర గ్రామాల్లో సీసీ కెమోరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వైభవంగా ప్రారంభమైన కోటిదీపోత్సవం

ధర్నాచౌక్, నవంబర్ 14, ప్రభాతవార్త:

లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే కోటి దీపోత్స వ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయింది. మొదటి రోజు జగద్గురు శివరాత్రి దేశికేంద్రమహాస్వామి అనుగ్రహ భాషణంతో ప్రారంభమయిన కార్యక్రమం డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనామృతం, కాశీస్పటిక లింగానికి సహస్ర కలశాభిషేకం, కోటి మల్లెల పూజ, శ్రీశైల మల్లిఖార్జునస్వామి కళ్యాణం, అనంతరం హంస వాహ నసేవతో ముగిసింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు జడ్జి శ్రీసుధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ప్రారంభమయిన ఈ కోటి దీపోత్స వ కార్యక్రమం ఈనెల 27 వరకు కొనసాగుతుందని, ప్రతి రోజూ సాయంత్రం ఆరు గంటల నుండి పది గంటల వరకు కొనసాగుతుందని మీడియా కోఆర్డినేటర్ కే.రాఘవేంద్ర తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

- తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు.

తాండూరు, నవంబరు 14, ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని తాండూరు ఆర్డీఓ, ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు నియోజకవర్గ సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల నిర్వాహణలె సెక్టోరల్ అధికారులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. బీఎల్ఓ లు పోల్ చిట్టీలు ప్రతి ఓటరుకు అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధన లను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ మహేష్గౌడ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి

-జిల్లా ఎన్నికల పరిశీలకులు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల పరిశీలకులు రాజకీయ పార్టీల నాయకులు సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 14, ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగ రాజకీయ పార్టీలు వ్యవరించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల పరిశీలకులు సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో ఎన్నికల పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వా గార్గ్, అమనిమిట్టల్, వ్యయపరిశీలకులు ప్రేమ్‌ప్ర కాశ్ మీనా, నాగే బాలాసాహెబ్ బాపూరావు, జిల్లా పోలీస్ అబ్జర్వర్ నేహాయాదవ్, జిల్లా అదన పు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లాలోని గుర్తింపు పొం దిన రాజకీయ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియ మావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు, అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే ధరఖాస్తులను ఎన్నికల నియమావళికి లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని అన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నిక ల ప్రచార సభల కు,సమావేశాలకు సువిధలో లాగిన్ అయితే నిబంధనలకు లోబడి వెంటనే అనుమతులు మంజూరు వస్తుందన్నారు. అభ్యర్థు ల ఎన్నికల ఖర్చు కూడ రూ. 40లక్షలకు దాట కూడదని అన్నారు. అన్ని రకాల రికార్డులు, రిజిష్ట ర్లు మెయిం టన్ చేయాలన్నారు. ఎవరికైన ఏమై నా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదిం చవచ్చు ని అన్నారు. ఎన్నికల నిబంధనలు మాత్రం తప్ప కుండ పాటించాలన్నా రు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు,ప్రతినిధులు పలు వురు సమావేశంలో పరిశీలకుల దృష్టికి తీసుకవ చ్చారు. వీటిపై ప్రత్యేకంగ దృష్టిసారి స్తామన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డి, ఎన్నికల అధికారులు, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. జి ల్లాలోని ఐదు నియోజకవ ర్గాలకు సంబంధించిన ఎన్నికల పరిశీలకులు, వ్యవయపరిశీలకు, పోలీస్ పరిశీలకులు, అధికారుల వివరాలు ఇలా ఉన్నా యి..మేడ్చల్‌కు ఎస్‌కె జైన్ (7337047775), మల్కాజ్‌గిరి, ఉప్పల్‌కు పూర్వాగార్గ్ (73370 47776), కుత్బుల్లాపూర్,కూకట్‌పల్లికి అమీన్‌మి ట్టల్ (7337047778)లు పరిశీలకులుగ ఉన్నా రు. మేడ్చల్,మల్కాజ్‌గిరి,ఉప్పల్‌కు ప్రేమ్‌ప్రకాశ్ మీనా (7337047 773), కుత్బుల్లాపూర్, కూక ట్‌పల్లికి నాగే బాలాసాహెబ్ బాపూరావు (73330 47774), జిల్లా పోలీస్ పరిశీలకులు నేహాయా దవ్ (7337209990) కలెక్టరే ట్‌లోని ఎఫ్-26 లో ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం 12గంట ల వరకు అందుబాటులో ఉంటారు. ఎస్‌కె జైన్ మేడ్చల్ పరిశీలకులను మేడ్చల్ రిటర్నిం గ్ ఆఫీస్ లో ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటల నుంచి1 మధ్యాహ్నం వరకు, ఉప్పల్, మల్కాజ్‌గిరి నియో జకవర్గాల పరిశీలకులు పూర్వాగార్గ్‌ను జిల్లా కలె క్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఎఫ్-26లో ప్రతి రోజు సాయంత్రం 4నుంచి 5గంటల వరకు అం దుబాటులో ఉంటారని కలవవచ్చని అన్నారు. కు త్బుల్లాపూర్, కూకట్‌పల్లికి పరిశీలకులు అమీ న్‌మిట్టల్‌ను ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓపన్ ఇన్‌ఫర్‌మేషన్ ప్రగతినగర్‌లో ప్రతి రోజు సాయంత్రం 4నుంచి 5గం టల వరకు ఉంటారని కలవవచ్చన్నారు. అలాగే వ్యయ పరిశీలకులు ప్రే మ్ ప్రకాశ్‌మీనా కలెక్టరేట్‌లోని ఎఫ్-26లో ప్రతి రోజు మధ్యాహ్నం 12నుంచి1గంట వరకు ఉంటా రని నేరుగా కలుస్తారన్నారు. పరిశీలకులు బాలా సాహెబ్ బాపూ రావు ఇండియన్ నేషన్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్‌మేషన్ ప్రగతినగర్‌లో ప్రతి రో జు మధ్యాహ్నం 12గంటల నుంచి 1గంట వరకు ఉంటారని నేరుగ కలవవచ్చన్నారు.

డీఎస్పీ కరుణాసాగర్ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు

బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో పోలీసుల కవాతు

బొంరాస్‌పేట్,నవంబర్ 14ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకై పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి అధ్వర్యంలో కేంద్ర పోలీసు ప్రత్యేక బలగాలతో బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో కవాతు నిర్వహిం చారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా,ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్య యుతంగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు.అందుకు వారి భద్రతగా పోలీసులు తామున్నామని సురక్షిత భావన కలిగించే దుకే కవాతు ముఖ్య ఉద్దేశమన్నారు.కార్యక్రమంలో సీఐ రాములు,ఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌కు ఘన స్వాగతం పలికిన మదన్‌పల్లి గ్రామస్తులు

-బతుకమ్మ, పోతురాజుల ఆటాపాటలతో స్వాగతం
-అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తాం
-కాంగ్రెస్ వారికి ఓట్లు అడిగే హక్కు లేదు
-బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్

స్థానిక నాయకులతో కలిసి చిందేస్తున్న మెతుకు ఆనంద్

వికారాబాద్,నవంబర్ 14, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ కు మదన్‌పల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు పూలు చల్లుతూ ఆనంద్‌కు స్వాగతం పలుకగా, పోతురాజుల ఆటపాటలతో స్థానిక నాయకులు స్వాగతం పలికి బ్రహ్మరథం పలికారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధలూరు, మదన్‌పల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. మదనపల్లి గ్రామంలోని ప్రజలు మెతుకు ఆనంద్ రాకను పురస్క రించుకుని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ఆడపడుచులు తాగు నీటి కష్టాలు చవి చూశారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథతో నీటి కష్టం అనేది లేకుండా చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. నీటి కష్టాలు ఉన్న గ్రామాలకు అడపిల్లను ఇచ్చి పెండ్లి చేసేందుకు సుముఖత మాపేవారు కాదని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ తో ఎంచక్కా ఇంటి వద్దనే కొళాయి నీళ్ళు వస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వడం జరిగిందని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తే అసైన్డ్ భూములు పొందిన వారికి యాజమాన్య హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. రూ.2 వేల పింఛన్ ను 5 వేలకు, వికలాంగ పింఛన్‌ను 6 వేలకు పెంచను న్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు రూ.5 లక్షల భీమాను ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుపేద ఓసీ బిడ్డల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 119 గురుకులాలు ఏర్పాటు చేసేందుకు కేసీఆర్ సంకల్పించారని ఆయన పేర్కొన్నా రు. వంటింటి అవసరాలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి చేపట్టాక రైతుబంధు 16 వేలకు పెంచ నున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన నాయకుల నిర్లక్ష్యంతో మన ప్రాంతం వె నకబడిందని అన్నారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ వారు చేయలేని అభివృద్ధి 9 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేయడం జరిగిం దన్నారు. కండ్లముందున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. వికారాబాద్ అభివృద్ధికై, దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించడానికి అలుపెరుగకుండా అసెంబ్లీ లో మీ గొంతునై సమస్యలు లేవనేత్తి కొంతవరకు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మరో సారి ఆశీర్వదిస్తే..మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కమా ల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆనంద్‌కు ఘన స్వాగతం పలుకుతున్న మదన్‌పల్లి గ్రామ ప్రజలు

ఘట్‌కేసర్‌లో ఉత్సాహంగా సదర్

ఘట్‌కేసర్‌లో సదర్ ఉత్సవంలో యాదవ సంఘం

ఘట్‌కేసర్, నవంబర్ 13, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలోని వాసవీటవర్స్ ఆవరణలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీపావళి పండుగ సంద ర్భంగా సాయంత్రం యాదవులు సదర్ వేడుకలను జరి పారు. అంతకుముందు యాదవ సంఘం భవనంలో ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, యాదవ స ంఘం అధ్యక్షు లు రాజ బోయిన యాదగిరియాదవ్, ప్రధానకార్యదర్శి గాజుల వీరేందర్‌యాదవ్ సంఘం సభ్యులు శ్రీకృష్ణ భగవాన్‌కి పూజలు చేసి సదర్ ఉత్సవాన్ని ప్రారంభిం చారు. దున్నపోతులను అలంకరించి హనుమాన్‌నగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగించారు. పలు వురు యాదవులు తమ గేదెలను అలంకరించి ఇక్కడ విన్యాసా లతో అత్యుత్తమ ప్రదర్శన చేశారు. గెదేలను నూనెతో మెరిస్తూ, వాటి కొమ్ములను రంగులు వేసి మెడచుట్టూ దండలు, పాదాలకు చీలమండలు, మెడ నుదటిపై గం టలతో సీ-షెల్‌బ్యాండ్‌లె, వాటి కొమ్ములపై నెమలి ఈకలతో అలంకరించారు. ఈకార్యక్రమానికి హాజరైన పలువురు దున్నల విన్యాసాలను తిలకించారు. దాసరి శంకరయ్యయాదవ్ దున్నలతో విన్యాసాలు చేయించి సదర్‌లో పాల్గొన్నారు. సదర్‌లో పాల్గొన్న నాయకులను శాలువాలతో సన్మానించి తలను పగిడి ధరింపచేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్, మైస మ్మగుట్ట మాజీ చైర్మన్ మామిండ్ల చిత్తారియాదవ్, యాదవ సంఘం నాయకులు దాసరి నర్సింహ్మ, అబ్బ సాని అంజయ్యయాదవ్, లంబ రాములు యాదవ్, సత్యనారాయణయాదవ్, పొన్నయ్య యాదవ్, ముత్యా లుయాదవ్, నగేశ్‌యాదవ్, జంగయ్య యా దవ్, కుమా ర్‌యాదవ్, నర్సింగ్‌రావుయాదవ్, ఆనంద్ యాదవ్, రమేశ్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్ వీరేందర్ యాదవ్, కృష్ణ

ఘట్‌కేసర్‌లో దున్నతో విన్యాసం చేయిస్తున్న దాసరి శంకరయ్యయాదవ్

యాదవ్, రాజేశ్వర్‌యాదవ్, రాంచందర్ యాదవ్, అశోక్ యాదవ్, మల్లేశ్‌యాదవ్, జగన్ యాదవ్, మానుక కుమార్, గాజుల కృష్ణయాదవ్, లక్ష్మణ్ యాద వ్. కుమారస్వామి, సాయియాదవ్, అశోక్ యాదవ్, ప్రణయ్‌యాదవ్, సాయి పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

-కడ్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

పూడూరు మండలం కడ్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవంలో మాట్లాడుతున్న హెచ్ఎం కృష్ణ తదితరులు

పూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :

నేటి బాలలే రేపటి పౌరులు అందుకోసం ప్రతి ఒక్కరు తమ జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని ప్రధానోపాధ్యాయులు కృష్ణ పేర్కొన్నారు.మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా పూడూరు మండలం పరిధిలోని కడ్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనం గా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తమ గురుతర బాధ్యతను ఎరు గేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు.విద్యార్థులు ప్ర ణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి భవి ష్యత్తు ఉంటుందన్నారు.సమాజంలో పెద్దలప ట్ల గౌరవంగా మెలిగిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని పేర్కొన్నారు.ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మంచి అనుభవమున్న ఉపాధ్యాయులు ఉండడంచేత విద్యార్థులు మె రుగైన విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమా ల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.తరగతి గదిలో తమతోటి విద్యా ర్థులకు విద్యను బోధిస్తున్న సమయంలో వారి నుండి వచ్చిన స్పందన జీవితంలో మరువలే నిదని,ఉపాధ్యాయులగా మారిన పలువురు విద్యార్థులు పేర్కొన్నారు.తమ గురువుల ప్రో త్సాహం వల్లనే తాము ఉపాధ్యాయ వృత్తికి ఉండే విలువల గురించి తెలుసుకున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాంప్రసాద్,సునిత, పద్మ, గ్రామ పెద్దలు సయ్యద్ గౌస్,పోచయ్య,తదితరులు పాల్గొన గా,జిల్లా కలెక్టర్‌గా కె సాత్విక్‌గౌడ్,డిఇఓగా వంశీ కృష్ణ,ఎంఇఓగా వర్షిని,ప్రధానోపాధ్యా యులుగా

కె గీతిక,ఉపాధ్యాయులుగా రాంచరణ్, సంధ్య,వర్షిని,వ్యాయామ ఉపాధ్యాయులుగా భరత్,వర్షిత,తరుణ్, అటెండర్‌గా అక్షిత్‌లు వి ధులను నిర్వహించారు.

ముమ్మరంగా ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

కడ్తాల్,నవంబరు 14 ప్రభాతవార్త :

మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో మంగళ వారం ఆమన్‌గల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ తమ సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి 30 ఒసి బాటిల్స్, 7 రాయల్ స్టాగ్ బాటిల్స్ లభ్యమైనట్లు పేర్కొన్నారు. దీంతో బయటపడ్డ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం దేవాలయం పరిసర ప్రాంతాలలో ఉన్న ఫంక్షన్ హాల్స్, గెస్ట్ హౌస్‌ల్లో తనిఖీలు నిర్వహించి, ఫంక్షన్ హాల్‌లో ఎక్సైజ్ అధికారుల అనుమతులు తీసు కోవాలని సూచిస్తూ పోస్టర్ ను అంటించారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఈవెంట్లు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించా రు. హైదరాబాద్, శ్రీశైలం మీద ఉన్న టోల్‌ప్లాజా వద్ద మంగళవారం రాత్రి ఎక్సైజ్ అధికారులు వాహనాలను ఆపి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

ఘనంగా బాలల దినోత్సవం

కడ్తాల్,నవంబరు 14 ప్రభాతవార్త :

నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్య సించి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు అన్నారు. కడ్తా ల్ మండల సమీపంలో ఉన్న ఫార్చ్యూన్ బటర్‌పై పాఠశాలలో బాలల దినో త్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు పాల్గొని మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. టీచర్లు అందరు పిల్లల అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వ హించారు. పిల్లలకు క్విజ్, నృత్య, పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిల్ల లకు పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు, కో ఫౌండర్ రమేష్‌బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి, విద్యా ర్థులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. కార్యక్రమంలో పాఠశా ల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవంలో చిన్నారులు

కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

ధారూర్ నవంబరు14,ప్రభాతవార్త : ఈసారి కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.మంగళవారం ధారూర్ మండల పరిధిలోని దోర్నా ల్,అంపల్లి,గురుదొట్ల,పిసిఎం తండా,కుమ్మరిపల్లి, రాజావూర్,మోమిన్ ఖుర్ద్,గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మీ,రైతుభరోసా, గృ హజ్యోతి ,ఇందిరమ్మ ఇండ్లు,చేయూత,యువ వికాసం పథకాలపై మొదటి సంతకం చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామానికి 300ఇండ్లు ఇస్తే,ఇప్పటివరకు కెసిఆర్ గ్రామానికి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.ఇప్పటికైనా ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఇందిరమ్మ పాలనను తిరిగి తీసుకురావాలని ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రఘువీరారెడ్డి,మండల పార్టీ అధ్యక్షు డు విజయ భాస్కర్ రెడ్డి,వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ హనుమంత్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ యూసుఫ్,బాబా ఖాన్, మన్‌సింగ్ ,రాంపూర్ సర్పంచ్ పాండు నాయక్,బిసి సినియర్ నాయకు



ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్

లు బుజ్జయ్య గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి,పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆనంద్‌కు ఘన స్వాగతం పలుకుతున్న మదన్‌పల్లి గ్రామ ప్రజలు

క్రైస్తవులకు హామీ ఇచ్చిన పార్టీకే సంపూర్ణ మద్దతు

వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి

సమావేశంలో మాట్లాడుతున్న రాధామాథ్యూస్

సైఫాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త: క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చిన పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి ప్రకటించింది. క్రైస్తవులు, నన్స్, పాస్టర్లుపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, అరెస్టులు, చర్చిలు కూల్చివేతలు రోజు, రోజుకు పెరిగిపోతున్నాయని, మణిపూర్, గాజాలో ఊచకోతలు జరుగుతున్నాయని, మహిళలు, పిల్లలపై పాశవిక దాడులు జరుగుతున్నాయని యూనిటి ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటి అధ్యక్షుడు సాధు సత్యనాథ్, ప్రతినిధులు డా.రాధా మ్యాథ్యూస్, డా.సుక్కా డానియేల్, బిషప్ ఆనంద్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ క్రైస్తవులకు ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాస్టర్లుకు ఇస్తున్న మాదిరిగా నెలు 5 వేలు గౌరవ వేతనం చెల్లించాలని, హెల్త్ కార్డులు పంపిణి చేయాలని, డబుల్ బెడ్ రూమ్‌లు అందించాలని, క్రైస్తవుల స్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులంతా శాంతి కాముకులని, అందరితో కలిసి మెలిసి ఉంటారని వారు స్పష్టం చేశారు. క్రైస్తవుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, రాజకీయాల్లో ఏలాంటి పదవులు లేవని, రాజకీయ పార్టీలు కేవలం ఓటర్లుగానే వాడుకుని వదిలివేస్తున్నాయని, సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో యూనిటి ప్రతినిధులు సాలోమెన్, కన్నా డానియేల్, సురేష్, సునీల్, సుధాకర్, రవికిరణ్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ అసెంబ్లీ ప్రజలంతా నా బలగమే : ప్రకాశ్‌గౌడ్

ఎన్నికల బిక్షగాళ్లకు గుణపాఠం తప్పదు

రాజేంద్రనగర్‌లో బీజేపీని వీడి బిఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 14 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలంతా నా బలగమేనని, ఎన్నికల వేళ వచ్చే బిక్షగాళ్లకు ఇక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ మున్సిపల్ బిజెపి ఓబిసి సెల్ జెనరల్ సెక్రెటరీ నరేష్, బిజెవైఎం కార్యదర్శి బక్కమొల్ల కుమార్, శంషాబాద్ మున్సిపల్ 20.వ,వార్డు కుమ్మరి బస్తీకి చెందిన 200.మంది కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పతకాలకు ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పతకాలను ఇచ్చామని, ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ/షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా, ఇంటింటికి సురక్షితమైన మంచినీటి సరఫరా వంటివి ప్రతీ కుటుంబానికి చేరాయన్నారు. సంక్షేమ ఫలాలు పొందిన ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకే గుద్దుతామని డిసైడ్ అయ్యారని తెలిపారు. ఇన్నాళ్లు ఇళ్లల్లో పడుకున్న ప్రతిపక్ష పార్టీలు, ఓట్ల బిక్షగాళ్లు ఇప్పుడు వచ్చి మాకే ఓట్లేయాలని అడిగితే ప్రజలు ఎలా నమ్ముతారని, ఏనాడైనా ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని ధర్నాలు చేశారా? ఉద్యమాలు చేశారా? ఎలా వీరికి ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను వారు చెప్పక ముందే మేమే వారి వద్దకు వెళ్లి అడిగి పరిష్కరించామన్నారు. పని చేసిన వారిని ప్రజలు పది కాలాల పాటు గుర్తుంచుకుంటారని, ఎన్నికల సమయంలో సరైన నాయకుడికే ఓట్లు వేసి మరోమారు గెలిపించుకుంటారని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. 15.ఏళ్ల క్రితం రాజేంద్ర నగర్ నియోజకవర్గం ముఖచిత్రం ఎలా ఉండే.. ఇప్పుడెలా ఉందో.. ఓ సారి గమనించి, ఇంత లా అభివృద్ధి చేసిన నాకే ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రకాశ్‌గౌడ్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మేకల వెంకటేష్, సరికొండ వెంకటేష్ పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో చిడ్రన్స్‌డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైద్యులు

గాంధీ ఆస్పత్రిలో బాలల దినోత్సవం

సికింద్రాబాద్, నవంబర్ 14 ప్రభాతవార్త : సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. పిడియాట్రిక్ సర్జరీ విభాగం, తెలంగాణ రాష్ట్ర డీఎంఈ డాక్టర్ కె. రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా, సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల సమక్షంలో కేక్ కట్‌చేసి వారికి అందజేశారు. దీంతో పాటు బాలల దినోత్సవ కార్యాక్రమంలో బాగంగా పిల్లలకు బహుమతులు అందజేశారు.

బ్రాహ్మణవాడీ సమస్యను పరిష్కరిస్తా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కోట నీలిమ

బ్రాహ్మణవాడీలో ప్రచారం నిర్వహిస్తున్న కోట నీలిమ

బేగంపేట నవంబరు 14,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణవాడీ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరిస్తానని, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు.మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బ్రాహ్మణ వాడీలో వరదు వచ్చినపుడు కాంగ్రెస్ పార్టీ స్థానికులకు అండగా నిలిచిందన్నారు. బ్రాహ్మణవాడీ నాలా సమస్యను ఎన్ని సంవత్సరాలు అయినా ఎందుకు పరిష్కరించలేకపోయారని ఆమె ప్రశ్నించారు.బస్తీ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న నాయకులను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఖచ్చితంగా చేరుతాయని ప్రకటించారు.

సందడిగా బాలల దినోత్సవం

హైదరాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త : నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రధానోపాధ్యాయురాలు స్వాతిరెడ్డి, జన్నపురెడ్డి అన్నారు. మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని హబ్సిగూడ భాష్యం లిటిల్ చామ్స్‌లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక నృత్య కార్యక్రమాలను చేపట్టారు. ఆదేవిధంగా స్పోర్ట్‌మీట్‌ను సైతం నిర్వహించారు. చిన్నారులలో మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులే దేశానికి పునాదుల అని శ్రీచాయలిటిల్ చామ్స్ ప్రిన్సిపల్ అన్నారు.

సదరు వేడుకల్లో పాల్గొన్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 14 ప్రభాతవార్త: నగరంలోని నారాయణగూడ వైఎంసీఏ వద్ద నిర్వహించే తరహాలో సదరు ఉత్సవాలు బోయిన్‌పల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బారీ ఎత్తున సదరు వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. సోమవారం రాత్రి బాపూజీ నగర్‌లో బాను యాదవ్, చిన్నతోకట్టలో నవీన్ యాదవ్, కార్తీక్ యాదవ్, జగదీశ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సదరు వేడుకల్లో జంపన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 యేండ్లుగా బోయిన్‌పల్లిలో సదరు ఉత్సవాలు బారీ ఎత్తున నిర్వహిస్తున్నారన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి దున్న పోతులను తీసుకు వచ్చి సుందరంగా అలంకరించి ఊరేగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నేతలు తుమ్మల మల్లేశ్ యాదవ్, విటల్ యాదవ్, వెంకటేశ్ యాదవ్, ముఖేశ్ యాదవ్, బచన్ రాజు యాదవ్, వెంకటేశ్ యాదవ్, హన్మంత్ యాదవ్, కిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

18,19 తేదీల్లో కాశీనాధుని వారి విశ్వనాథ భక్తి ప్రవచనాలు

హైదరాబాద్, నవంబర్ 14,ప్రభాతవార్త: ధర్మవర్తిని శాంతా వసంత ట్రస్ట్ సంయుక్త ఆర్యంలో ఈనెల 18,19తేదీల్లో ఖైరతాబాద్‌లోని డిఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవన్‌లో "కాశీనాధుని వారి విశ్వనాథ భక్తి " కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షణ్ముక చరణ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాంతా వసంత ట్రస్ట్ చైర్మన్ కె.వరప్రసాద్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా షణ్ముక చరణ్ మాట్లాడుతూ దివంగత దర్శకులు కళాతపస్వీ కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన పలు చిత్రాల్లోని భక్తిరస పాటల్లోని విశేషాలను తీసుకుని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాల రూపంలో వివరిస్తారని తెలిపారు.

తెలంగాణ ప్రగతిని ఉరుకులు పెట్టించిన నేత సీఎం కెసిఆర్

ఎమ్మెల్యే కెపి వివేకానంద

పేట్‌బషీరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త : 129 సూరారం డివిజన్ న్యూ శివాలయ నగర్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో జై హనుమాన్ యూత్ సభ్యులతో సోమవారం రాత్రి 200మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ళ కాలంలో సీఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం దేశ తలసరి ఆదాయాన్ని మించిన అభివృద్ధితో ముందుకు సాగుతున్నారు. ప్రజా సంక్షేమ పాలనా భవిష్యత్తును అంచనా వేయగల ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని అన్నారు. జైహనుమాన్ యూత్ సభ్యులు ప్రభాకర్, బాలప్రసాద్, యాదగిరి, హరీష్‌గౌడ్, ఆనంద్, పాండు, ప్రశాంత్, బాలు, శ్రీను, సాయి, ఘనీ, జలాలీ, ఖలీల్‌లు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిఖ్, సీనియర్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, తారాభాయ్, గోపాల్ నాయక్, షెహనాజ్‌బేగం, కవిత పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తక్షణమే రద్దు చేయాలి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

సైఫాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త: బీసీల విద్య, ఉద్యోగ అవకాశాలకు గొడ్డలి పెట్టులాంటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తక్షణమే రద్దుచేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో, రాష్ట్రజనాభాలో అత్యధికంగా ఉన్న బీసీల అవకాశాలను కొల్లగొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బడుగు బలహీన వర్గాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్‌పై స్పందించని ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని చెప్పటం మోసపూరితంగా ఉందని అన్నారు. బీసీలకు చెందాల్సిన చెందాల్సిన రాజ్యాధికారం దోపిడీ కులాలు అనుభవిస్తున్నాయని ఆరోపించారు. అగ్రకుల పేదలు ఈడబ్ల్యూఎస్ ముసుగులో బీసీల అవకాశాలను తన్నుకుపోతున్నారని. తక్షణమే వీటిని ద్రుచేయాలని, లేనిపక్షం పెద్దఎత్తున పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యనరకమంలో బీసీ నాయకులు దేవునూరి శ్రీనివాస్, ఎమ్.డి.హుస్సేన్, బీరం సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొద్దిపాటి జాగ్రత్తలతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు

ధర్నాచౌక్, నవంబర్ 14, ప్రభాతవార్త: కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తూ ఉంటే మధుమేహాన్ని తేలికగా నియంత్రించవచ్చునని డాక్టర్ ఆశ్వఫక్, హసన్, డాక్టర్ సరస్వతిలు అన్నారు. మంగళవారం ప్రపంచ మధుమేహా దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన సైక్లోథాన్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా పేషెంట్ కేర్ కనెక్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉండటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. మధుమేహాన్ని నియంత్రించాలంటే సమతుల ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులతో పాటు శారీరక శ్రమ, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ జే.సూర్య ప్రకాష్, జనరల్ ఫిజీషియన్ కే.ఎన్.మొయినుద్దీన్, ఇమ్రాన్ఖాన్, సయ్యద్ అబ్దుల్ అలీం, శ్రీలత, డాక్టర్ అబ్దుల్ నఫీ, రాజేందర్, సతీష్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ రాంగోపాల్‌పేటలోని నల్లగుట్టలో సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు

తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి

చిక్కడపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త: తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి అని తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్త అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన రచయిత, ఉద్యమకారుడు, గ్రంథాలయోద్యమ నాయకుడు వట్టికోట ఆళ్వార్‌స్వామి యాదిలో సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్ గుప్త వట్టికోట ఆళ్వార్‌స్వామి చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రసంగించారు. తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి అని, ప్రజలకు ఆయన చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే తరాలకు ఆయన చరిత్ర స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జయసూర్య, జీవిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, త్యాగరాయ గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా దేవుడు కుమార్

మెట్టుగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త: ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడుగా మెట్టుగూడ డివిజన్‌కు చెందిన బీజేపీ ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు దేవుడు కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు నగరంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి పస్తం దేవుడు కుమార్‌కు నియామకపు పత్రాన్ని అందజేసి అభినందిం చారు. ఎస్సీ 57 ఉపకులాల ప్రజల హక్కుల సాధన కోసం, సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని దేవుడు కుమార్ పేర్కొన్నారు. ఎంతో మంది బేడబడగ సంఘాల ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వారిని ఏకం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కుమార్ చెప్పారు.

కులమతాలకు అతీతంగా సదరు వేడుకలు

బోయిన్‌పల్లి సదర్ వేడుకల్లో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్, నవంబర్ 14 ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదవ్‌లు ప్రతి ఏటా నిర్వహించే సదరు వేడుకలు కులమతాలకు అతీతంగా నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి బోయిన్‌పల్లియాదవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదరు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు టీ.మల్లేశ్ యాదవ్, చైర్మన్ బి.సంతోష్ యాదవ్, అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, ప్రతినిధులు ఓం ప్రకాశ్ యాదవ్, రాము యాదవ్, పుల్లయ్య యాదవ్, మహేశ్ యాదవ్, విష్ణు, బంటీ, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

5వ వార్డు వాల్మీకి నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త తెలిపారు. మంగళవారం 5వ వార్డులోని వాల్మీకి నగర్, సంజీవయ్య నగర్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను బోర్డు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

గండిపేట మండలం వట్టినాగులపల్లి, గౌలిదొడ్డిలలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ అధ్యక్షుడు రామేశ్వరం నర్సిమ్హా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మేకల ప్రవీణ్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖా యాదగిరి, సీనియర్ నేతలు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల నాగేష్ యాదవ్, తోల్‌కట్ట కృష్ణ, వెంకటేష్, సంతోష్, రాజు తదితరులు

ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం తపించే ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్ : ఎమ్మెల్యే కెపి వివేకానంద

సమావేశంలో మాట్లాడుతున్న వివేకానంద

జీడిమెట్ల, నవంబర్ 14, ప్రభాతవార్త : 125 గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్‌లో ఎమ్మెల్యే కెపి వివేకానంద మంగళవారం చేరికల కార్యక్రమం నిర్వహించి అనంతరం బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రహీం, జావిద్, ఓబైసీల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో నూతనంగా చేరిన జావీద్ వారి మిత్రబృందంలోని 100మంది యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదిదేళ్ళ కాలంలో గాజులరామారం డివిజన్‌లో అనేక నిధులు కేటాయించి సిసి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి కష్టాలను తీర్చామని, రానున్న రోజుల్లో గాజురామారంలోని అన్ని కాలనీలలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. మనకోసం మన సంక్షేమం కోసం అనునిత్యం తపించే నాయకుడు సీఎం కెసిఆర్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం మహమ్మద్ సిద్దిక్, మహమ్మద్ ఖాజా ఒవైసి, మహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ రహీం, మహమ్మద్ హపీజ్, అమిత్ కుమార్, షేక్ మసీదుద్దీన్, షేక్ అజీజ్, ముజాహిద్, ఇర్ఫాన్ పటేల్, మహమ్మద్ షకీల్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ అజీమ్, మహేష్‌గౌడ్, మస్సూర్ మహమ్మద్, గంగాధర్, మహమ్మద్ హోజీ, సయ్యద్ ఆసిఫ్, పవన్, అమర్‌నాథ్, మల్లీశ్వరి, సుజాత, లక్ష్మీ, రేష్మ, ఫాతిమాబీ, సుభద్ర, రజిత, మరియమ్మ, యాదమ్మ, దేవి, షమీంలతో పాటు 100మంది యువకులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, రసీద్ బేగ్, కమలాకర్, పర్శ శ్రీనివాస్ యాదవ్, సింగారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులెన్నో చేశాం.. మరోసారి ఆశీర్వదించండి

శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ.. అరెకపూడి గాంధీకి మంగళహారతులు పట్టిన మహిళలు

ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 14 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, తాము చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి, మరోసారి ఓటువేసి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ ప్రజలను కోరారు. గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో శేరిలింగంపల్లిలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటువేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోపన్‌పల్లి గ్రామం, వీకర్‌సెక్షన్ కాలనీల్లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు గోపన్‌పల్లి రంగనాథస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌ప్లాట్స్‌లో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషినగర్, ఎంఎనగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్‌నగర్, రెడ్డి కాలనీ, మక్తా మహబూబ్‌పేట్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. మియాపూర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపీలకు చెందిన కార్యకర్తలు ఆరెకపూడి గాంధీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న ఆరెకపూడి గాంధీకి గోపన్‌పల్లిలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో దాదాపు 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, రాజునాయక్, చెన్నంరాజు, సత్యనారాయణ, వేణు గౌడ్, అరుణ్‌రాజు, భీమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా బుక్‌ఆఫ్ రికార్డులో పేరు సంపాదించుకున్న చిన్నారి ధాన్వితా శ్రీసాయి

యూసుఫ్‌గూడ, నవంబర్ 14, ప్రభాత వార్త: నగరంలోని ఓ చిన్నారి ఇండియా బుక్‌ఆఫ్ రికార్డులో పేరు నమోదు చేసుకుంది. మోతీనగర్ పరిధి లోని సారధినగర్‌కు చెందిన కాస్ట్యూమ్ డిజైనర్ శ్రీను తడాల, లక్ష్మీ నాగసంతోషి దంపతుల కుమార్తె ధన్వితా శ్రీసాయి(2) ప్రస్తుతం మధురానగర్ శ్రీనిధి కిడ్స్ కాస్టిల్ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో నర్సరీలో చదువుతుంది. ఎంతో మేధాశక్తితో ధరాలంగా దేశంలోని రాష్ట్రాలు, వాటి రాజధానిల పేర్లను ఇట్టే చెబుతుంది. అంతే కాకుండా 40 శ్లోకాలను అనర్గలంగా చెబుతుంది. వీటితో పాటు 21 ఇంగ్లీష్ రైమ్స్, 15 తెలుగు రైమ్స్

న్యాల్‌కల్‌లో బాలల దినోత్సవంను జరుపుకుంటున్న దృశ్యం

ఘనంగా బాలల దినోత్సవం

న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని(మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ జయంతి) విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిచ్చిదానందరెడ్డి, ఉపాధ్యా యులు ఇంద్రసేనారెడ్డి, ఓంకార్ స్వామి, సంగీత, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

తెల్లటోపీలు ధరించిన విద్యార్థులు

బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

కంగ్టి, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రంతోపాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని (మాజీ ప్రధాన మంత్రి చాచా నెహ్రూ జయంతి)ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. కంగ్టిలోని లిటిల్ స్టార్ పాఠశాలలో విద్యార్థులు తెల్ల టోపీలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో లిటిల్ స్టార్ పాఠశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ సుధీర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేట అర్బన్ మండలంలో...

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

సిద్ధిపేట అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త : సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని వికాస్ హైస్కూల్‌లో, మిట్టపల్లి, గాంధీనగర్, అంగన్ వాడీ కేంద్రాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వికాస్ హై స్కూల్‌లో విద్యార్థులు సెల్ప్ గవర్నమెంట్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠలు బోధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో నెహ్రూ చిత్రప టాన్ని ఏర్పాటుచేసి దీపాలతో అలంకరించారు.కార్యక్రమంలో వికాస్ హైస్కూల్ ప్రిన్సిపల్ మధు మోహన్, రవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిన్నకోడూరు మండలంలో...

బాలల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పండిత్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సిద్దిపేట లయన్స్ క్లబ్ ప్రతినిధి వినోద్ మోదాని విద్యార్థులకు బిస్కెట్లు, బహుమతులకు రూ.1100 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, సురేష్‌కుమార్, సునీత, దేవకి, వాణి పాల్గొన్నారు.

సికింద్లాపూర్‌లో...

మండల పరిధిలోని సికింద్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, చిత్రలేఖనం, ఉప న్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు తిరుపతి, రజిత, శ్రీనివాస్, రమేష్, చంద్రప్రసాద్, మాధవిలత, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త : సిద్దిపేటలోని అంబిటస్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. అంబిటస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కందుకూరి భాను ప్రసాద్ అచార్యులు గురువుగా మారి విద్యాబోధన చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త: మండలంలోని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చాచా నెహ్రూ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆట పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో తలపడ్డారు. క్లబ్ అధ్యక్షులు జయ ప్రకాష్, క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, సత్యనారా యణ, కృష్ణ, శ్రీనివాస్‌లు కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థు లకు బహుమతులు అందచేశారు. విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు అంద చేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని జయప్రకాష్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరామ్ ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్యాన్స్ చేసిన విద్యార్థులు

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఆకాష్
- తాండూరులో పోలింగ్ కేంద్రాల పరిశీలన

తాండూరు, నవంబరు 14, ప్రభాతవార్త :
అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎన్నికల సాధా రణ అబ్జర్వర్ ఆకాష్ తెలిపారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక ఎన్నికల సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలలో కావాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల నిర్వాహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, ర్యాంపులు తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని

సూచించారు. ఎన్నికల విధుల్లో నిర్ల క్ష్యం వహించరాదని తెలిపారు. అధికారి వెంట స్థానిక ఎన్నికల అధికారులు, బీ ఎల్‌ఓలు తదితరులు ఉన్నారు.

నామినేషన్ ను ఉపసంహరించకుంటున్న రమేశ్‌నాయక్ తదితరులు

నర్సాపూర్‌లో మూడు నామినేషన్‌ల ఉపసంహరణ

నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త: నర్సాపూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి మొత్తం 16 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. ఈమేరకు మంగళ వారం మూడు నామినేసన్‌లు దాఖలు చేసిన వారు ఉప సంహరించుకొవడం జరిగింది.ఉపసహరించకున్న వారిలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కాగా మరొకరు యుగ తులసి పార్టీ అభ్యర్థి.అయితే స్వతంత్ర అభ్యర్థులు లకావత్ రమేశ్‌నాయక్ కాగా మరొకరు గాలి అనిల్‌కుమార్.వీరితో పాటు యుగ తులసి పార్టీ అభ్యర్థి పిట్ల నవీన్ కుమార్ పైతం తన నామినేషన్ లను ఉపసంహరించకున్నారు.ఈమేరకు నర్సా పూర్‌లోమొత్తం నామినేషన్ లు16 దాఖలు కాగా 3 నామినేషన్‌ల అభ్యర్థులు తమ నామినేషన్‌లనుఉప సంహరించుకున్నారు.దీంతో నర్సా పూర్‌లో 13 నామినేసన్‌లున్నాయని ఆర్‌వో శ్రీనివాసులు,డిఏవో సదానందంలు తెలిపారు.

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న డిఈఒ శ్రీనివాస్‌రెడ్డి

కుకునూరుపల్లి పాఠశాలలో ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న డిఈఒ శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక, నవంబర్ 14, ప్రభాతవార్త : గ్రంధాలయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలను ప్రారంభించి మాట్లాడారు. పుస్తకాలు చదవడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలని, పుస్తక పఠనం వల్ల జ్ఞానం పెరుగుతుందని, ప్రపంచిక విషయాలపట్ల అవగాహన కలుగుతుం దన్నారు. మానవ సంబందాలు పెంపొందించుకుంటు విలువలతో కూడిన క్రమశిక్షణ అలవాడుతుందన్నారు. ప్రయోగాల ద్వారా విద్యనభ్యసించడం వల్ల శాస్త్రీయదృక్పథం అలవడుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాల చెలిమి చిల్డ్రన్స్ సొసైటీ సభ్యులను, సైన్స్ ల్యాబ్ దాతలను అభినందించి వారికి మెమొంటోలను అందించారు.కార్యక్రమంలో ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం సత్తయ్య, ఖైజర్, గరిపల్లి అశోక్, వివి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి బస్సు నడపాలని వినతి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజక వర్గంలోని కోహెడ మండలం పోరెడ్డిపల్లి నుండి నాగసముద్రాల స్టేజి వరకు ఆర్టిసి బస్సు నడిపించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ సంపతి తిరుపతి రెడ్డితో పాటు గ్రామస్థులు మంగళవారం హుస్నాబాద్ బస్‌డిపో మేనేజరు వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామ నుండి నాగసముద్రాలలో గల మోడల్‌స్కూల్‌కు 15మంది విద్యార్థులు నడుచుకుంటు వెళ్తున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ గ్రామానికి ఒక్క కిలోమీటరు దూరంలో ఉన్న గుండారెడ్డిపల్లి వరకు నడుస్తున్న హుస్నాబాద్ బస్‌డిపో బస్సును తమ గ్రామం నుండి మోడల్‌స్కూల్ వరకు బస్సు నడిపించాలని కోరారు.

కాళిమాత ఆలయంలో గరుకు స్తంభాల ప్రతిష్టోత్సవం

భక్తులకు ప్రవచనాలు ఇస్తున్న అరుణాచల రుద్రాక్ష మణికంఠ స్వామి

వెల్దుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని మన్నెవారి జిలాల్ పూర్ శివారులో గల కాళిక మాత ఆలయంలో మంగళవారం గరుకు స్తంభాల ప్రతిష్టోత్సవాన్ని భక్తులు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరుణాచల రుద్రాక్ష మణికంఠ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారు భక్తులకు ప్రవచనాలు వినిపిం చారు. అలాగే గోదూడకు తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాళిక మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా అరుణాచలం ఒక స్వయంభు లింగం అని, ఈ స్వయంభు లింగాన్ని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు పూజించడం జరిగిందని, ఇక్కడ పూజలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన తెలిపారు. అరుణాచలంలో నిత్యాన్నదాన కార్యక్రమాలు చేపడతామని, త్వరలో అన్నదాన ప్రసాద కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయల నిర్వాహకులు విఠల్ స్వామి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా క్రైస్తవ కోతకాల పండుగ

ఘట్‌కేసర్, నవంబర్ 13, ప్రభాతవార్త:

పట్టణంలోని గాస్పెల్ లోకల్ చర్చిలో కోతకాల పండుగ (హార్వెస్ట్ ఫెస్టివల్) ఘనంగా నిర్వహించారు. చర్చీలు ఫాస్టర్లు, నిర్వహకులు కోతకాల పండుగ ప్రాధాన్యతను వివరించారు. వివిధ రకాల పళ్లతో వేదికను అలంకరిం చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యాదవ్, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డిలు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం చర్చీలో హార్వెస్ట్ ఉత్స వాన్ని జరిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్ ముందు నేతలను బైండోవర్ చేస్తున్న దృశ్యం

నాయకుల బైండోవర్

పుల్కల్, నవంబరు 14, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున జరుగనున్న శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని సోషల్ మీడియా, స్టేటస్, వాట్సప్‌లలో రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేసే పార్టీలకు చెందిన నాయకులపైన పోలీసుటు నిఘా పెట్టారు. ఇందులో భాగంగా పుల్కల్‌తో పాటు ఆయా గ్రామాలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులను జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి ఆదేశాల మేరకు తహసీల్దార్ ముందు బైండోవర్ చేస్తున్నారు. మండలంలోని గొంగ్లూర్ గ్రామానికి చెందిన జోగిపేట మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె సంజీవయ్య, ఎస్ ఇటిక్యాల గ్రామ సర్పంచ్ రాధయ్య, పుల్కల్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ మహేష్‌బాబు, ఎంపిటిసి శ్రీనివాస్‌చారి, మిన్పూర్ నరగామ ఎంపిటిసి దిగోల దుర్గయ్యలను మంగళవారం తహసీల్దార్ కార్యాయలంలో బౌండోవర్ చేశారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, నవంబర్ 14 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చిన్నకిష్టా పూర్, బస్వాపూర్ గ్రామాలకు చెందిన జూపల్లి బాలయ్య, బస్వరాజు పెద్ద నారాయణలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మంగళవారం రజక సంఘం నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రజకుల కుటుంబాలు అత్యంత దయనీయ పరిస్థితి లో ఉన్నాయని, వారికి మండల రజక సంఘం తరపున ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రభుత్వాలు రజకులను గుర్తించి పేద రజకులకు ఆదు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాద గిరి, జూపల్లి రాజశేఖర్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, నాయకులు నర్సింలు, పాండు, జూపల్లి మహేందర్, భాస్కర్, ప్రశాంత్, దాచారం బిక్షపతి, బస్వరాజు ఏగొండ, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్లుపల్లిలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ

శివ్వంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: మధుమేహ వ్యాధి దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా శివ్వంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాలానగర్ ఎలైట్ లయన్ డాక్టర్ సుబ్రమణ్యం, ప్రెసిడెంట్ పీఎస్‌సీ ఆధ్వర్యంలో మధుమేహ చికిత్సలతో పాటు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. బాల బాలికలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లుపల్లి సర్పంచి గ్యాదరి భాగ్యమ్మ, ఉప సర్పంచి, శ్రీనివాస్ యాదవ్, జిట్ట కృష్ణ, డి.వెంకటేష్, సాయి, ప్రధానోపాధ్యాయులు సాయిబాబాగౌడ్, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లయన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇదే తరహాలో మునుముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని మీడియాకు తెలిపారు. గతంలో శివ్వంపేట మండలంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను వారు గుర్తు చేశారు.

ఘనంగా బాలల దినోత్సవం

డాన్సులు చేస్తున్న చిన్నారులు

పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్యా పాఠశాల, కుర్తివాడలోని ఉన్నత పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని (భారత తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి) ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. శ్రీవిద్య పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలోశ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవి గుప్తా, నిట్టాక్షప్ప, సుమన్, కృష్ణ, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంజాగౌడ్, సాగభూషణం, శ్యాం, శివకుమారర్, లోక్యా వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, భూలీబాయి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిలే ఉపాధ్యాయులైన వేళ

పరిగి నవంబరు14,ప్రభాతవార్త :

పరిగి మున్సిపల్ పరిధిలో సుదీక్ష ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వ యం పరి పాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. విద్యా ర్థులు డిఈవోగా, ఎంఈఓగా,ప్రధాన ఉపాధ్యాయుల, ఉపాధ్యా యునిగా అయి స్వయంగా తరగతి గదిలోకి వెళ్లి పాఠశాలను బోధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

మర్పల్లి నవంబర్14 ప్రభాతవార్త: మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఒగ్గె నాగేష్ అనారోగ్యంతో సోమ వారం నాడు మృతిచెందగా, అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి, వారి అంత్యక్రియలకు 5వేల రూపాయలు పంప గా,సొసైటి చైర్మెన్ ప్రవీన్‌రెడ్డి,పంచలింగాల్ సర్పంచ్ సురెంద ర్‌రెడ్డి పట్లూర్ సర్పంచ్ గ్రామస్తులు కలసి వెళ్లి మృతుల కు టుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో పేదల సంక్షేమం

కోట్‌పల్లి,నవంబరు 14, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పేదల సంక్షేమం సాధ్యమవుతుం దని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్యచేతన్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామంలో అమె ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం ఇంటింటికి వెళ్ళి ప్రజలతో వివరించారు.

శ్రీచైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల దృశ్యం

ఉపాధ్యాయులుగా విద్యార్థులు

హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త : పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఏ విధంగా నిర్వహించారో తమ అనుభవా లను ఉపన్యాసాలతో తోటి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో...

మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో వేడుకలను ప్రిన్సిపాల్ తిరుమల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలల దినోత్సవంగురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు ఆట,పాటలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో శ్రీచైతనన పాఠశాలల చైర్మెన్ మల్లేపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,కోఆర్డినేటర్ రాయుడు,డిఎన్ తిరుపతి,ఏవో తిరుపతి,వినిత,లహరికతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...

నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్స వం సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉండి ఉత్తమంగా విద్యను బోదించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గంగవేణి రవిందర్, పాఠశాల ప్రిన్సిపాల్‌లు వినిష్‌లు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ జయతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసఫ్ పాఠశాలలో...

హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో మంగళవారం బాలల దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యా ర్థులకు బాలలదినోత్స వం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృధం,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు,.

ఝరాసంగం మండలంలో...

పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

ఝరాసంగం, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలోన మంగళవారం విద్యా బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో ప్రత్యేంగా ఏర్పాటు చేసిన చాచా నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం మండలంలో...

కస్తూర్భా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని విద్యాలయాల్లో మంగళవారం విద్యార్థులు బాలల దినోత్సవాన్ని (భారత మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి) ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గం కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డప్పు వాయిద్యంలో కస్తూర్భా విద్యార్థిని ప్రతిభ

నంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసన కళా ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డప్పు వాయించడంలో హత్నూర కస్తూర్భా పాఠవాల విద్యార్థిని టి అంకిత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నెల 15న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు విద్యార్థిని అంకిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీకలు ఎంపికైన విద్యార్థిని టి అంకితకు పాఠశాల బాధ్యులు, గ్రామస్థులు ప్రత్యేంగా అభినందించారు.

లింగంపల్లి పాఠశాలకు పాట సంస్థ సహకారం

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఉపాధ్యాయులు

చైటకూరు, నవంబరు 14, ప్రభాతవార్త: మండలంలోని లింగంపల్లి గ్రామంలోని పాఠశాలలకు పాట సంస్థ సహకారం అందచేసింది. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు టేబుళ్లు, డిజిటల్ పలకలు అందచే శారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపా ధ్యాయులు సుభాష్, కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు, గ్రామ సర్పంచ్ అరుణ దుర్గయ్య, ఎంపిటిసి సభ్య